క్లుప్తంగా

రైతుబీమాకు దరఖాస్తులు చేసుకోండి

ముస్తాబాద్: కొత్తగా పట్టాదారు పాస్‌బుక్‌లు పొందిన రైతులు రైతుబీమా కోసం దరఖాస్తులు చేసుకోవాలని ఏఈవో అఖిల కోరారు. జూన్ 5 వరకు పట్టాదారు పాస్‌బుక్ పొందిన రైతులు, ఇప్పటివరకు రైతుబీమా చేసుకోని రైతులు మాత్రమే దరఖాస్తులు చేసుకోవాలన్నారు. దరఖాస్తు ఫారం, పట్టాదారు పాస్ బుక్, రైతు ఆధార్‌కార్డు, నామినీ ఆధార్‌కార్డులతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆధార్‌కార్డులో 18 నుంచి 59 ఏళ్లున్న రైతులు మాత్రమే దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని పేర్కొన్నారు.

ఎల్లారెడ్డిపేట: మండలంలోని కొత్త పట్టాదారు పాస్‌బుక్ రైతులు, ఇంతవరకు రైతుబీమా చేసుకోని రైతులు వెంటనే రైతుబీమా పథకానికి దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి రాజశేఖర్ ఒక ప్రకటనలో కోరారు. పట్టాదారు పాస్‌పుస్తకం జిరాక్స్, 18 నుంచి 59 ఏళ్ల వయస్సున్న రైతులు మాత్రమే ఈనెల 13 వరకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

బీసీ రిజర్వేషన్ల పేరిట కాంగ్రెస్ మోసం



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

ఇల్లంతకుంట: బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేస్తుందని జిల్లా జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు అన్నారు. మండలకేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించకుండా ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెబుతారన్నారు. నాయకులు కూనబోయిన రఘు, రాగటి రమేశ్, మెరుగు రాజు గౌడ్, తిరుపతి రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

మండల మున్నూరుకాపు సంఘం ఎన్నికలు



సన్మానిస్తున్న నాయకులు

గంభీరావుపేట: మండల మున్నూరుకాపు సంఘం ఎన్నికలు అడహక్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం పోటాపోటీగా జరిగాయి. మండల అధ్యక్ష పదవికి నలుగురు పోటీలో నిలవగా మేకార్తి భిక్షపతి విజయం సాధించారు. ఉపాధ్యక్షులుగా గంధ్యాడపు శంకర్, చిట్టంపల్లి అద్వయ్య, కొమిరిశెట్టి రాంచంద్రం, నాయిని దేవరాజు, ప్రధాన కార్యదర్శిగా ఐలేని కిరణ్‌బాబు, కోశాధికారిగా సుంకరి ప్రశాంత్, సంయుక్త కార్యదర్శిగా జిల్లెల్ల మల్లేశం ఎన్నికయ్యారు. ఎన్నికైన పాలకవర్గానికి నాయకమ్మ ఆలయంలో నాయకులు ఘనంగా సన్మానించారు. ఎన్నికలను అడహక్ కమిటీ సభ్యులు కొమిరిశెట్టి లక్ష్మణ్, ఎర్ర నర్సయ్య, గంధ్యాడపు రాజు, గ్యాద రాములు పర్యవేక్షించారు.

హర్‌ఘర్ తిరంగా ర్యాలీ



రుద్రంగిలో బైక్ ర్యాలీలో పాల్గొన్న నాయకులు

రుద్రంగి: యూరియా కొరత లేకుంటే రైతులు ఎందుకు క్యూలో ఎందుకు ఉంటున్నారని బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నంద్యాడపు వెంకటేశ్ అన్నారు. రుద్రంగి బీజేపీ మండల అధ్యక్షుడు కర్ణవత్తుల వేణు ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీ ఆదివారం నిర్వహించారు. హర్ ఘర్ తిరంగా యాత్ర జిల్లా కో- కన్వీనర్, బీ.ఏపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నంద్యాడపు వెంకటేశ్ హాజరై మాట్లాడారు. హర్ ఘర్ తిరంగా ద్వారా ప్రజల్లో జాతీయభావం పెంపొందించాలనే ఉద్దేశంతో ప్రధాని మోడీ హర్ ఘర్ తిరంగా యాత్ర చేపట్టాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం యూరియాను బ్లాక్‌లో అమ్ముకుంటూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులనే కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు పడాల గణేశ్, మల్యాల శ్రీనివాస్, గండి శ్రీనివాస్, శ్రీహరి, భూక్య నరేశ్, తాళ్లపల్లి బాలకిషన్ రావు, దర్శనం లింగయ్య, బలగం శ్రీధర్, అల్లూరి రవీందర్ రెడ్డి, మంచె వసంత్, బాసని దయానందం, గసికంటి వెంకటి, అజ్మీరా నరేశ్, పల్లి మనోజ్, అక్కెనపల్లి నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.

యూరియా సరఫరా చేయాలి

ఇల్లంతకుంట: కొన్ని రోజులుగా మ్యాక్స్ సొసైటీ సభ్యులకు యురియా లభించక ఇబ్బంది పడుతున్నారని గాలిపెల్లి మ్యాక్స్ చైర్మన్ పులు గారి చంద్రారెడ్డి అన్నారు. ఆదివారం ఆయన గాలిపెల్లిలో మాట్లాడారు. ఈ సీజన్‌లో తమ సొసైటీకి రెండు లారీల లోడు మాత్రమే వచ్చిందని, మరో 330 బస్తాల కోసం డబ్బులు చెల్లించినా ఇంతవరకు యూరియా అందలేదన్నారు. త్వరగా యూరియా సరఫరా చేయాలని ఆయన జిల్లా అధికారులను కోరారు.

అలుగు దుంకుతోంది

- నిండుగా సింగరాయకుంట
- 5 కి.మీ మట్టి కాలువ ద్వారా కుంటలోకి వస్తున్న నీరు
- మండలంలో నిండిన కుంట ఇదొక్కటే



రహీంఖాన్‌పేటలో అలుగు దుంకుతున్న సింగరాయకుంట



అనంతారం బిక్క వాగు నుంచి మట్టి కాలువ ద్వారా కుంటలోకి వస్తున్న నీరు

ఇల్లంతకుంట: రహీంఖాన్‌పేట రైతుల జలకళ నెరవేరింది. మండలంలోని ఏ చెరువు, కుంటలు నిండక పోగా.. సింగరాయకుంట మాత్రమే జలకళ సంతరించుకుంది. వేసవిలో ఉపాధిహామీ నిధులతో చేసిన కాల్వ పనులు ఎంతగానో ఉపయోగపడ్డాయి. చిన్నపాటి వర్షాలకే రహీంఖాన్‌పేటలోని సింగరాయకుంట అలుగు దుంకుతోంది.

45 రోజుల శ్రమతో..

మండలంలోని రహీంఖాన్‌పేటలోని సింగరాయకుంట ఎండిపోయింది. సింగరాయకుంటలో నీళ్లు రావాలంటే అనంతారం ప్రాజెక్టు దిగువన బిక్కవాగులో నుంచి 5 కిలోమీటర్ల మేర చిన్న మట్టి కాల్వను తవ్వారు. ఇందుకు ఉపాధిహామీ నిధులు దాదాపు రూ.17లక్షలు వెచ్చించి 45 రోజులు శ్రమించారు. దాదాపు 5 కిలోమీటర్ల పొడవు మట్టికాలువ తవ్వారు. ఇటీవల కురిసిన వర్షాలకు బిక్కవాగులోని వరదనీరు ఈ కాలువ ద్వారా ప్రవహించి సింగరాయకుంటలోకి చేరింది. ప్రస్తుతం అలుగు పారుతోంది. ఇప్పటి వరకు మండలంలో ఏ గ్రామంలోని కుంటలోకి నీరు అంతగా చేరలేదు. అన్ని ఎండిపోయి కనిపిస్తున్నాయి. సింగరాయకుంట నిండితే రహీంఖాన్‌పేట దిగువన గ్రామాలు వల్లంపట్ల, వంతడుపుల, నారెడ్డిపల్లి రైతులకులాభం చేకూరుతుంది.

ఫీడర్ చానల్ కెనాల్‌గా మార్చాలి



ఈ కాలువ మా తాతల కాలం నాటిది. మట్టి కాలువ కావడంతో ఏటా మట్టి కూలి నీరు సాఫీగా రావడం లేదు. మట్టి కాలువను సిమెంట్ కాలువగా మార్చాలి. సింగరాయకుంటతో నాలుగు గ్రామాల రైతులకు లబ్ధి చేకూరుతుంది.

– కూస రవీందర్, రహీంఖాన్‌పేట

వాహనదారులు నిబంధనలు పాటించాలి



వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

ఎల్లారెడ్డిపేట: వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ఎస్సై రాహుల్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలో ఆదివారం ఎస్సై రాహుల్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. మద్యంతాగి వాహనాలు నడుపుతున్న నలుగురిపై డ్రంకెన్ డ్రైవ్ కేసు నమోదు చేశారు. సరైన ధ్రువపత్రాలు లేని 15 ద్విచక్రవాహనాలకు జరిమానాలు విధించారు. ఎస్సై మాట్లాడుతూ.. వాహనదారులు పరిమిత వేగంతో వాహనాలు నడపాలన్నారు. మైనర్లకు తల్లితండ్రులు వాహనాలు ఇవ్వవద్దన్నారు. గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నియామకం



కిరణ్

సిరిసిల్లటౌన్: నమో మిషన్ వందే గౌమాతరం సంస్థ జిల్లా అధ్యక్షుడిగా దుబాల కిరణ్ నియమితులయ్యారు. ఈ మేరకు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు వీర మద్విరాజ్ ఆచారి సీపెల్లి ఆయనకు ఆదివారం నియామకపత్రం అందజేశారు.

కేంద్రమంత్రి బండి సంజయ్‌ను కలిసిన కళాకారులు



వేములవాడఅర్బన్: కేంద్ర హోంశాఖ మంత్రి బండి సంజయ్‌కుమార్‌ను కరీంనగర్‌లో ఆదివారం వేములవాడ తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో మార్యాదపూర్వకంగా కలిసి రాజన్న ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో కళా కారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి, మురళి, మధు, బొడ్డు ఎల్లయ్య, వంగ సుధాకర్, హన్మండ్లు తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత



రుద్రంగి: మండలకేంద్రానికి చెందిన దాసరి భూమేష్ రెండునెలల క్రితం గుండెపోటుతో మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు చిన్నారులు ఉన్నారు. బాధిత కుటుంబానికి 2007–2008 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం రూ.52 వేలు ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్ పేపర్, రూ.5వేల నగదు, నిత్యావసర సరుకులు అందజేశారు. బాధిత కుటుంబాన్ని దాతలు ఆదుకోవాలని వారు కోరారు.

చీకోడులో..



ముస్తాబాద్: మండలంలోని చీకోడుకు చెందిన పుట్ట హరీశ్ అనారోగ్యంతో మృతిచెందాడు. 1995 ఎస్సెస్సీ బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. మృతుడికి భార్య ఊర్మిళ, ముగ్గురు కుమార్తెలుండగా రూ. 29వేలు ఆర్థికసాయంగా అందించారు. నెలరోజులకు సరిపడా కిరాణా సామగ్రిని అందజేశారు. పిల్లల చదువులకు సాయం అందిస్తామన్నారు. ఇక్కడ మిత్రబృందం కూర సంతోష్, చెరుకు దేవయ్య, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



చీర్లవంచలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

తంగళ్లపల్లి: సీఎం సహాయనిధి నిరుపేదలకు వరమని కాంగ్రెస్ నాయకుడు నలువాల జలందర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని చీర్లవంచలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఇక్కడ కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు, లబ్ధిదారులు ఉన్నారు.

పదిరలో..

ఎల్లారెడ్డిపేట: మండలంలోని పదిరలో పలువురికి మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను ఏఎంసీ డైరెక్టర్ గుల్లపల్లి లక్ష్మారెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ఆపద సమయంలో సీఎం సహాయనిధి నిరుపేదలకు వరమన్నారు. ఇక్కడ కాంగ్రెస్ నాయకులు సత్యంరెడ్డి, రాజు, మల్లారెడ్డి, ఎల్లం తదితరులు పాల్గొన్నారు.



చెక్కులందజేస్తున్న నాయకులు

నేతాజీ సేవా సమితి కార్యవర్గం

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలో నేతాజీ సేవాసమితి నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చెట్కూరి దినేష్, ఉపాధ్యక్షులుగా షేక్ వాజిద్, మందాటి రాము, కొలనూరి ఈశ్వర్, ప్రధాన కార్యదర్శిగా మందాటి భాను, బుర్రవేని ప్రవీణ్, అజ్మీరా విశ్వనాథ్, కోశాధికారిగా కొడిముంజ అంజి, వంగ శ్రీనివాస్, శనిగరపు శ్రీనాథ్, షేక్ అన్వర్, కార్యవర్గ సభ్యులుగా రుద్రోజ్ సాయితేజ, చెట్కూరి అరవింద్, కొప్పుల నవీన్, తాళ్లపల్లి సాయికృష్ణ, సంబు ప్రశాంత్, గోసుకల మధు, ఉదయ్, వ్యవస్థ విభాగం నేతలుగా మారవేణి రంజిత్‌ను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గం సభ్యులను ఘనంగా సన్మానించారు.

కేటీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



ఎల్లారెడ్డిపేట: మూడురోజుల క్రితం మండలకేంద్రానికి చెందిన బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్ కిరణ్‌నాయక్ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు ఆదివారం ఎస్సై రాహుల్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. బీఆర్ఎస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు సీత్యానాయక్ మాట్లాడుతూ.. కేటీఆర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలపై బహిరంగ క్షమాపణలు చెప్పాలన్నారు. ఎస్టీ సెల్ నాయకులు భూక్య శంకర్‌నాయక్, ప్రభునాయక్, పుణ్యానాయక్, అజ్మీరా రాజునాయక్, అజ్మీరా తిరుపతినాయక్, దరావత్ కల్యాణ్, పిల్లి కిషన్, కొర్రి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

బోయినపల్లి: మండలంలోని నర్సింగాపూర్ గ్రామ అంబేద్కర్ చౌరస్తా పరిసరాల్లో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని డ్రైవర్, యజమానిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై రాజకుమార్ ఆదివారం రాత్రి తెలిపారు. కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ సాయికుమార్ ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నాడు. దీంతో నర్సింగాపూర్‌లో ట్రాక్టర్‌ను పట్టుకుని డ్రైవర్ సాయికుమార్‌తో పాటు, ట్రాక్టర్ యజమాని అజయ్‌పై కేసు నమోదు చేసి ఇద్దరిని రిమాండ్‌కు తరలించామన్నారు.

యువకుడి మృతికి కారణమైన డ్రైవర్‌పై కేసు

ముస్తాబాద్: రోడ్డుపై వాహనాన్ని పార్కింగ్ చేసి యువకుడి మృతికి కారణమైన డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గణేశ్ ఆదివారం తెలిపారు. మండలంలోని పోతుగల్‌కు చెందిన కొప్పు నరేశ్ (25) బైక్‌పై వెళ్తుండగా, ముస్తాబాద్ మెయిన్‌రోడ్డులో బోరుబండిని పార్కింగ్ చేయగా, దానిని వెనుక నుంచి ఢీకొట్టి మృతి చెందాడన్నారు. రోడ్డుపై బోరుబండిని పార్కింగ్ చేసి యువకుడి మృతికి కారణమైన డ్రైవర్ నరేశ్‌పై కేసు నమోదు చేశామన్నారు.

నిధులు మంజూరుచేయండి

ఇల్లంతకుంట: మండలకేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో మూత్రశాలలు లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని, ఇందుకు నిధులు మంజూరు చేయాలని బీజేపీ మండల నాయకులు కేంద్రమంత్రి బండి సంజయ్‌కుమార్‌ను కలిసి విన్నవించారు. ఆదివారం కరీంనగర్‌లోని ఆయన నివాసంలో కలిశారు. త్వరలో నిధులు మంజూరు చేసి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు బీజేపీ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మానకొండూర్ అసెంబ్లీ కో కన్వీనర్ బత్తిని స్వామి గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తిప్పారపు శ్రావణ్, మండల ఉపాధ్యక్షులు గుంటి మహేశ్, చిమ్మనగొట్టు శ్రీనివాస్, బీజేవైఎం అధ్యక్షుడు వజ్జెపల్లి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ కిట్లు పంపిణీ



కేసీఆర్ కిట్ అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఇల్లంతకుంట: మండలంలోని వెంకట్రావుపల్లిలో ఆదివారం బీఆర్ఎస్ నాయకులు బాలింతలకు కేసీఆర్ కిట్లు పంపిణీ చేశారు. కేసీఆర్ కిట్లతో పంపిణీతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెరిగాయని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు చెరకుపల్లి రాజిరెడ్డి, ఎంద్రచందన్, తోటపల్లి తిరుపతి, ఐరెడ్డి రవీందర్ రెడ్డి, దుద్దెడ బాలగౌడ్, జెట్టి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

రజక సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాస్



ఎన్నికైన కార్యవర్గం

ఇల్లంతకుంట: మండలంలోని రహీంఖాన్‌పేట మడేలేశ్వర రజక సంఘం సభ్యులు ఆదివారం సమావేశమై సంఘం అధ్యక్షుడిగా అంతగిరి శ్రీనివాస్‌ను సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా తాడూరి మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా తాడూరి అనిల్ , కోశాధికారిగా తాడూరి అనిల్‌కుమార్, కార్యవర్గ సభ్యులుగా తాడూరి చంద్రశేఖర్, తాడూరి ప్రశాంత్, తాడూరి ప్రకాశ్, తాడూరి లచ్చయ్య, రవి, అంతగిరి పరశురాం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



గంభీరావుపేట: గంభీరావుపేట మండలం శ్రీగాధ గ్రామశివారులో ఏర్పాటు చేసిన బోర్డుపై దారి చూపే గుర్తులు లేకపోవడంతో వాహనదారులు అయోమయానికి గురవుతున్నారు. ఏ గ్రామం ఎటు అని చూపే గుర్తులు కనిపించడం లేదు. అధికారులు స్పందించి గుర్తులు ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి :
వేణు, పీఆర్ ఏఈ, 9347835416

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

సైకాలజిస్టుల మండలి ఏర్పాటుకు కృషి



ప్రభుత్వ విప్‌కు విన్నవిస్తున్న సైకాలజిస్టులు

సిరిసిల్లటౌన్: రాష్ట్ర సైకాలజిస్టుల మండలి ఏర్పాటు కోసం కృషి చేస్తానని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ఆయనను జిల్లా సైకాలజిస్టులు కలిసి తమ సమస్యలు వివరించగా టీపీఏ ఏర్పాటుకు సైకాలజిస్టులు చేస్తున్న కృషికి ఆయన పూర్తి మద్దతు తెలిపి మాట్లాడారు. సైకాలజిస్టుల పాత్ర కీలకమని, సైకాలజిస్టుల మండలి ఏర్పాటుకు అసెంబ్లీలో ప్రస్తావిస్తానని తెలపారు. సైకాలజిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కనుకుంట్ల పున్నంచందర్ మాట్లాడుతూ..సైకాలజిస్టులకు చట్టబద్ధ గుర్తింపు – లైసెన్సింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలన్నారు. టీపీఏ ప్రతినిధులు రాష్ట్రవ్యాప్తంగా 2,500కు పైగా సైకాలజిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు, మండలి ఏర్పాటుతో కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కనుకుంట్ల పున్నంచందర్, జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి సీహెచ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

రైతులు, ప్రజాసమస్యలను పట్టించుకోండి



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

రుద్రంగి: యూరియా కొరత లేదని అంటున్న అధికారులు, కాంగ్రెస్ నాయకులు రైతులకు ఆధార్ కార్డుపై ఒక్క బస్తా ఎందుకిస్తున్నారని, బీఆర్ఎస్ మండల నాయకులు ప్రశ్నించారు. ఆదివారం మండలకేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. యూరియా కోసం రుద్రంగిలోని అగ్రోస్ రైతు సేవాకేంద్రం వద్ద పడిగాపులు కాసిన రైతులు విసిగి వేసారి తమ గోడును మీడియాకు తెలిపితే వారిని బెదిరించడం సమంజసం కాదన్నారు. యూరియా కొరత లేకుంటే ఇప్పటికీ రైతులు కేంద్రాల వద్ద ఎందుకు పడిగాపులు కాస్తున్నారన్నారు. ఇకనైనా రైతులు, ప్రజాసమస్యలు పట్టించుకోవాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల మండల అధ్యక్షుడు దెగావత్ తిరుపతి, గ్రామశాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్, మాజీ ఎంపీపీ గంగం స్వరూపరాణి మహేశ్, నాయకులు మంచె రాజేశం, బోయిని చెంద్రయ్య, నర్సయ్య, గెంటె ప్రశాంత్, గంగారెడ్డి, గణేశ్, నర్సింగ్, రవి, లక్ష్మణ్, దయ్యాల పెద్దులు, తదితరులు పాల్గొన్నారు.

శభాష్ రైతన్న



వానాకాలం సీజన్‌లో ముస్తాబాద్ మండలం పంటల సాగు జోరుగా సాగుతోంది. పొలాలను కేజీవీల్స్ ట్రాక్టర్‌లతో దున్నిస్తున్నారు. ఈక్రమంలోనే ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి కేజీవీల్స్‌తో ఉన్న ట్రాక్టర్‌తో వెళ్తే రోడ్డు పాడవుతుందని గ్రహించిన మండల కేంద్రానికి చెందిన రైతు హరీశ్ మరో ట్రాక్టర్‌ను తెప్పించాడు. దానికి కేజీవీల్స్‌తో ఉన్న ట్రాక్టర్‌ను టోషన్‌తో తరలించాడు. రోడ్డు పాడవకుండా, కేజీవీల్స్‌ను విప్పే తిప్పలు లేకుండా ట్రాక్టర్‌ను మరో ప్రాంతానికి తీసుకెళ్లాడు. బాధ్యతగా వ్యవహరించిన రైతును పలువురు అభినందిస్తున్నారు. మిగతా వారు కూడా ఇలా ఆలోచిస్తే ప్రజాధనంతో వేసిన రోడ్లు పాడుకావనే అభిప్రాయం వ్యక్తం చేశారు.

– ముస్తాబాద్

అక్షరాలు చెరిగి..



వేములవాడ: వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి గత నవంబర్ 20న వేములవాడకు చేరుకుని 8 మంది మంత్రులతో కలసి రూ.70 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అప్పటివరకు శ్రద్ధ చూపిన ఆలయ అధికారులు ఇటీవల పట్టించుకోవడం లేదని, బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ ఆదివారం ఆరోపించారు. ధర్మగుండం పక్కన ఓ పక్కన ఉన్న ఈ శిలాఫలకం వర్షం, ఎండదెబ్బకు అక్షరాలు చెరిగిపోయి, కాగితం ముక్కల్లా ఊడిపోయి, తుప్పు పట్టి కనిపిస్తోంది.